

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

- ❑ కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- ❑ నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ భవనాలు
- ❑ త్వరలో గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు
- ❑ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 2:** ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకు వచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నస్టంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్య వస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పోరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 4 లేదా 5 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకే చోట ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పోరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి గ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగు పడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం గా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు

## గాగ్గిల్లాపూర్‌లో రూ.20కోట్ల ప్రభుత్వ భూమి స్వాహా

5

- ❑ గాగిల్లపూర్‌లో ప్రణీత్ లీలలు:ఆకుల సతీష్ టీమ్ ఆరోపణ
- ❑ సర్వే నెంబర్ 214/పి ప్రభుత్వ భూమి అప్రోచ్ రోడ్లో ఆక్రమణ
- ❑ చెరువు దత్తత పేరుతో ఉస్మాన్ కుంట చెరువు ఎఫ్టిఎల్ 7 మీటర్లు పూడ్చివేత
- ❑ బఫర్ జోన్‌లో 8 విల్లాల నిర్మాణం
- ❑ 2 నాలాలు ఇష్టారాజ్యంగా నిర్మాణం
- ❑ నిద్ర మత్తులో - రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు
- ❑ దుండిగల్ మండల పరిధిలో మాయమైపోతున్న ప్రభుత్వ భూములు చెరువులు - కుంటలు






# నవభూమి హైదరాబాద్

03 ఆగస్టు,2025 ఆదివారం పేజిలు:10

www.epaper.navabhoomi.in


# క్రీడా పాలసీ తెస్తాం

## తెలంగాణ ఆటగాళ్లు ప్రపంచంతోనే పోటీ పడేలా క్రీడా పాలసీ

- ❑ తెలంగాణ స్పోర్ట్స్ కాన్ క్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి
- ❑ చాలా లోతుగా ఆలోచించి తెలంగాణ క్రీడా పాలసీని తీసుకువచ్చాం
- ❑ ఇప్పటి వరకు రాష్ట్రానికి క్రీడా విధానం ఏది లేదు
- ❑ క్రీడా పాలసీ లేకపోవడం వల్ల యువత పెడదారి పడుతోంది



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 2:** ఈ మధ్య కాలంలో తెలంగాణలో డ్రగ్స్, గంజాయి కేసులు బాగా పెరిగిపోయాయి. డ్రగ్స్, గంజాయి నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ను ఏర్పాటు చేశాం. దేశంలో క్రీడలను ప్రోత్సహించకపోవడం వల్ల యువత డ్రగ్స్‌కు అలవాటు పడే ప్రమాదం ఉంది తెలంగాణ చైతన్యవంతమైన గడ్డ. తెలంగాణ ఉద్యమంలో యువత ముందుండి పోరాడారు. అలాంటి యువత ఇప్పుడు వ్యసనాల బారిన పడుతున్నారు. క్రీడల్లో తెలంగాణ ప్రపంచంతోనే పోటీ పడేలా క్రీడా పాలసీని తీసుకు వస్తున్నాం. క్రీడల్లో రాజకీయ జోక్యం తగ్గించడానికి పబ్లిక్ , ప్రైవేట్ భాగస్వామ్యంలో క్రీడా పాలసీ ఉంటుంది. క్రీడలతో పాటు వివిధ రంగాల్లో విజయవంతమైన వారితో బోర్డు ఏర్పాటు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో పరిమితమైన పాత్ర పోషిస్తుంది. 1956 లో జరిగిన ఒలంపిక్స్ లో నాలుగో స్థానం సాధించిన పుట్ బాల్ జట్టు లో హైదరాబాద్ కు చెందిన వారు 9 మంది ఉన్నారు. అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్ రెడ్డి, సిరాజ్, నిక్కత్ జరీన్ , దీప్తి లాంటి అనేక మంది క్రీడాకారులు తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిరాజ్, నిక్కత్ జరీన్ కు గ్రూప్ వన్ ఉద్యోగంతో పాటు హైదరాబాద్ లో ఇంటి స్థలం ఇచ్చి ప్రోత్సహించాం. ఫారా ఒలంపిక్స్ లో రాణించిన దీప్తికి కోటి రూపాయల నగదు బహుమతితో పాటు ఇంటి స్థలం ఇచ్చాం. చదువులోనే కాదు క్రీడల్లో రాణించినా రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందనే సందేశం ఇచ్చాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల క్రీడా మైదానాలు ఫంక్షన్ హాల్స్‌గా మారాయి. సన్బర్న్ లాంటి ఈవెంట్స్ కు వేదికగా మారాయి. తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నాం. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశానికి ఒలంపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ రాకపోవడం దేశానికే అవమానం. ఒలంపిక్స్‌లో దేశానికి 71వ స్థానం రావడం అందరూ ఆలోచించా ల్సిన విషయం. దక్షిణ కొరియాలో ఒక్క స్పోర్ట్స్ యూనివర్సిటీకి 16 బం పతకాలు వచ్చాయి. ఒక్క అమ్మాయికి 3 పతకాలు గెలుచుకుంది. క్రీడలకు తెలంగాణ ను వేదిక చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. విజన్ డాక్యుమెంట్ 2047 లో స్పోర్ట్స్ పాలసీ కి ఒక ఛాప్టర్ కేటాయించాం. నేషనల్ గేమ్స్ , కామన్వెల్త్ గేమ్స్ , వరల్డ్ మిలటరీ గేమ్స్ ను నిర్వహించిన చరిత్ర హైదరాబాద్‌కు ఉంది. వచ్చే ఒలంపిక్స్ నిర్వహణకు సిద్ధమని మనం ప్రకటించాం. కాని అందులో ఒక్క పతకం కూడా రాకపోతే మన మొహం ఎక్కడ పెట్టుకుంటాం..? డ్రగ్స్ సప్లై చేసేవాళ్లు తెలంగాణ వైపు చూస్తే ధైర్యం లేకుండా ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశాం. గంజాయి, డ్రగ్స్ తీసుకునే వారు ఎంతటి పెద్దవారైనా ఈగల్ ఫోర్స్ వదిలిపెట్టదు. గంజాయి, డ్రగ్స్ తీసుకోవాలంటే భయం కలిగేలా చర్యలు తీసుకుంటున్నాం. 2026 లో ఖేల్ ఇండియా నిర్వహణకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరాం. ఒలంపిక్స్ లో రెండు విభాగాల నిర్వహణకు సిద్ధమని కేంద్రానికి తెలిపాం. తెలంగాణ క్రీడా విధానం కేవలం ఒక కాగితం కాదు.. బం రేకులతో రాసిన పత్రం ఒలంపిక్స్ లో పతకం తేవడమే లక్ష్యం గా పనిచేస్తాం స్పోర్ట్స్ పాలసీతో రాష్ట్రంలో కొత్త అధ్యాయం మొదలుకావాలి. క్రీడలకు బడ్జెట్ లో నిధులు కేటాయిస్తాం



# కూకట్‌పల్లిలో సౌత్ ఇండియన్ బ్యాంకు అధికారి అదృశ్యం

## బ్యాంకు మేనేజర్ దీపక్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2 :** కూకట్ పల్లిలోని సౌత్ ఇండియన్ బ్యాంక్‌లో పనిచేస్తున్న అధికారి శరన్ష్ తివారీ శుక్రవారం ఉదయం 10.15 గంటల నుంచి కనిపించడం లేదు. ఈ మేరకు బ్యాంకు మేనేజర్ దీపక్ లవలిచెన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ధామ్తరి, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన శరన్ష్ తివారీ (28) ప్రస్తుతం మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం 9.45 గంటలకు కూకట్ పల్లిలోని నెక్సస్ మాల్ సమీపంలో ఉన్న బ్యాంకు శాఖలో విధులకు హాజరయ్యారు. అనంతరం, 10.15 గంటల ప్రాంతంలో ఫోన్‌లో మాట్లాడుతూ బ్యాంకు నుంచి బయటకు వెళ్లారు. చాలా సేపటికీ తిరిగి రాకపోవడంతో బ్యాంకు సిబ్బంది ఆయన మొబైల్‌కు ఫోన్ చేయగా, అది స్విచ్ ఆఫ్ అయి ఉంది. శరన్ష్ కోసం అందుబాటులో ఉన్న రెండు మొబైల్ నంబర్లకు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదని మేనేజర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం ఆయన స్వస్థలంలో ఉన్న తల్లిదండ్రులకు కూడా తెలియజేయగా, వారికి కూడా తమ కుమారుడి గురించి ఎలాంటి సమాచారం లేదని చెప్పారని తెలిపారు. మూడు సంవత్సరాలుగా బ్యాంకులో పనిచేస్తున్న శరన్ష్ తివారీ ఆచూకీ తెలియకపోవడం తో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. శరన్ష్ ఎత్తు 5 అడుగుల 5 అంగుళాలు, గోధుమ రంగులో ఉంటారని, గడ్డం, కళ్ళద్దాలు ధరించి ఉంటారని తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# ఫతేనగర్‌లో అమ్మవారికి లక్ష పుష్పార్చన

## దేవస్థాన చైర్మన్ రామయోగి గుప్తా ఆధ్వర్యంలో కార్యక్రమాలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2 :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రావణ శనివారం సందర్భంగా భక్తిరసభరితంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ శివపురం రామయోగి గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవానికి భక్తులు, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వివిధ రకాల సువాసన పుష్పాలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు హారతులు సమర్పించి, శ్రావణ మాసంలోని పవిత్రతను స్మరించుకుంటూ భక్తి గీతాలు ఆలపించారు. ఆలయ ప్రాంగణం ఓం శక్తి%॰% జై శక్తి నినాదాలతో మారుమ్రోగింది. శ్రద్ధాభక్తులతో నిర్వహించిన ఈ పుష్పార్చనలో పాల్గొన్న వారికి దేవస్థానం తరఫున తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# ముస్లింలకు రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ కుట్రలు

- 42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలకు మోసం
- బీజేపీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 2:** ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం కోసం కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ ఎం.రవికుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీలపై కపట నాటక వైఖరికి నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మొండి చేయి చూపించిందని విమర్శించారు. బీసీ సంక్షేమం కోసం రూ.20 వేల కోట్ల నిధులు, బీసీ యువతకు రుణాలు ఇస్తానన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పి అందులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 32 శాతం మాత్రమే అని చెప్పకనే చెబుతూ బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ మహా ధర్నాలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు గంగల రాధాకృష్ణ యాదవ్, రమణయ్య, అశోక్ యాదవ్, సత్యనారాయణ రాజు, ఆంజనేయులు సాగర్, నరసింహా చారి, గణేష్, జితేందర్, లక్ష్మణ్, పద్మ, వరలక్ష్మి, శివ సింగ్, వివిధ మోర్చాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్తర్లో ఖనిజ సంపద దోచుకోవడం కోసమే ఆదివాసులపై దాడులు

- అనారోగ్యంతోనే లీగల్‌గా బయటికి వచ్చాం



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** బస్టర్ ప్రాంతంలో ఖనిజ సంపదను దోచుకోవడం కోసమే గిరిజనులు ఆదివాసుల పైన దాడులు జరుగుతున్నాయని జననాట్య మండలి సభ్యులు మాల సంజీవ్ స్పష్టం చేశారు. శనివారం యాప్రాల్ అంబెద్కర్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన అనేక విషయాల పైన స్పందించారు . ప్రధానంగా తన అనారోగ్యం కారణంగా సాధారణ జీవనం గడపడం కోసం లిగల్ గా జూలై 20 న బయటకు వచ్చానని చెప్పారు. భారతదేశంలో ఉన్న ఆదివాసీలకు బయట ప్రపంచం రాజకీయం ప్రజాస్వామ్య విలువలు తెలియని . రాజ్యాంగ పలాలు ఇంకా వారి దరికి చేరలేదని చెప్పారు . ఇంకా వారు ఆచారాలు వ్యవహారాలు మధ్యలోనే జీవనం గడుపుతున్నారని వారిని చైతన్య చేయటంలో సాంస్కృతిక పరంగా తమ వంతు కృషి చేశామని చెప్పారు. 1977 - 80 సంవత్సరంలో జననాట్యమండలి ద్వారా పాటలు పాడుతూ ప్రజా చైతన్యం కోసం కృషి చేస్తామని చెప్పారు . ప్రజాయుద్ధనౌక గద్దర్ తో పాటు తాము కూడా భారతదేశం మొత్తం తిరిగి రాష్ట్రాల ప్రాంతాలవారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. తను ఆర్టీసీలో సాధారణ ఉద్యోగిగా పని చేస్తున్నప్పుడే జననాట్యమండలి కార్యక్రమాలకు ఆకర్షితు నై గత 50 సంవత్సరాలుగా పనిచేస్తూ వచ్చానని చెప్పారు . ప్రధానంగా యాప్రాల్ లో భజన మండలిల ద్వారానే పాటలు పాడడం నేర్చుకున్నామని యాప్రాల్ , మచ్చ బొల్లారం , అల్వాల్ గొల్లగూడ , ప్రాంతంలోని చాలామంది సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అందులో ప్రధానంగా డోలక్ దయ , డప్పు రమేష్, సుదర్శన్ లాంటివారు తమతో పని చేశారని ప్రస్తుతం వారందరూ అమరులయ్యారని చెప్పారు . అనారోగ్యం కారణంగానే తన సతీమణి పార్వతి అలియాస్ ది ణతో కలిసి లీగల్ గానే బయటకు వచ్చామని చెప్పారు . ఇకముందు కూడా మళ్లీ పని చేసే ఆలోచన లేదని ప్రస్తుతానికి ఆరోగ్యం కుదుటపడడం కోసం వైద్యం తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో రాజ నరసింహ , సీఎల్ యాదగిరి, ఏ పి బాబు, యాప్రాల్ అంబేద్కర్ సంఘం సీనియర్ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగరావు, యాప్రాల్ వాసులతోపాటు అంబేద్కర్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# దీప్తిశ్రీనగర్ ఎస్టీపీ లైన్ పునరుద్ధరణ

- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 2:** చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్, శాంతి నగర్ కాలనీల మధ్య గల ఎస్టిపి లైన్ పునరుద్ధరణ పనులను జలమండలి అధికారులతో కలిసి పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దీప్తిశ్రీ నగర్, శాంతి నగర్ కాలనీల మధ్య గల ఎస్టిపి లైన్ లో తలెత్తిన సమస్యను సూపర్ సక్కర్ యంత్రం ద్వారా పనులు చేపడుతున్నామని చెప్పారు. ఎస్టీపీ లైనులో పేరుకుపోయిన చెత్త చెదారంను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని అధికారులకు సూచించారు. కాలనీలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఎస్టిపి ఔట్ లెట్ ను సరిచేసి డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శిరీష, వర్క్ ఇన్స్ పెక్టర్ కిష్టప్ప, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీవాసులు, పాల్గొన్నారు.

# సోమాజిగూడలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

## హాజరైన మంత్రి తుమ్మల, పొన్నం ప్రభాకర్, బండి రమేష్, అజారుద్దీన్‌లు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం శనివారం సోమాజిగూడలో జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అజారుద్దీన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ...త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలే వెన్నెముకగా నిలుస్తారని, పార్టీ అభివృద్ధిలో వారిది కీలక పాత్రనని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.

# కీసర సీఐను కలిసి కౌకుట్ల రాహుల్ రెడ్డి



**కీసర, జులై2,(నవభూమి న్యూస్):** కీసర నూతన సీఐగా ఆర్కపల్లి ఆంజనేయులు బుధవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం కీసర సీఐ ఆంజనేయులుని నాగారం పట్టణ బీజేపీ యువజన నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి మర్యాదపూర్వక కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, సాయికుమార్, సాయికిరణ్, వామన్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఐవీఎఫ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి.. మంత్రి దామోదర్ కీలక ఆదేశాలు

# ఐవీఎఫ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి: మంత్రి దామోదర్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్ జులై2,(నవభూమి న్యూస్):** మాతృత్వం కోసం తపిస్తున్న దంపతుల ఆశను ఆసరాగా చేసుకుని, ఐవీఎఫ్, సరోగసీని వ్యాపారంగా మార్చి దందాకు పాల్పడుతున్న ఐవీఎఫ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. సృష్టి తరహా ఘటనలు పునరావృతం అవకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐవీఎఫ్ క్లినిక్‌లలో తనిఖీలు, నియంత్రణ కోసం ఉన్నతాధికారులతో కమిటీని నియమించాలని హెల్త్ సెక్రటరీకి సూచించారు

# బీఐసీఎస్ డైరెక్టర్‌పై గవర్నర్‌కు విద్యార్థి సంఘం నాయకుల ఫిర్యాదు

- పదవి నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- వర్సిటీలో భవనాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తి విఫలం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** జేఎన్‌టీయూలో బీఐసీఎస్ డైరెక్టర్ శ్రీనివాసులు అవినీతి, టెండర్లలో అక్రమాలపై విద్యార్థి సంఘాలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశాయి. శనివారం రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి, విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి, శ్రీనివాసులును పదవి నుంచి తొలగించాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన మెస్ టెండర్‌లో భారీగా అవినీతి జరిగిందని ఆరోపించారు. విద్యార్థులకు పురుగులు, బల్లులు, ఎలుకలు పడిన ఆహారాన్ని సరఫరా చేసిన పాత కాంట్రాక్టర్లకే మళ్లీ టెండర్లు కట్టబెట్టడం దారుణమని అన్నారు. పాత కాంట్రాక్టర్లకు టెండర్లు ఇవ్వవద్దని తాము వినతిపత్రం సమర్పించినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. పాలేరుకు సంబంధించిన టెండర్లలో కూడా అవినీతి జరిగిందని, తనకు పరిచయస్తులకే టెండర్ ఇవ్వాలని శ్రీనివాసులు బహిరంగంగా చెప్పిన వాయిస్ రికార్డింగ్‌లు యూనివర్సిటీలో ఉన్నాయని వారు తెలిపారు. విశ్వవిద్యాలయంలో భవనాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, మౌలిక సదుపాయాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని విద్యార్థి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అడ్మిషన్ బిల్డింగ్‌లో వర్షం నీరు పవర్ ప్లగ్స్‌లోకి చేరి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్నప్పటికీ, డైరెక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి సమస్యలపై ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని, దీని వల్ల పనులు కుంటుపడుతున్నాయని అన్నారు.

ఈ నేపథ్యంలో, శ్రీనివాసులుపై వెంటనే విచారణ జరిపి, ఆయనను పదవి నుంచి తొలగించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. భవిష్యత్తులో ఇలాంటి అవినీతికి తావు లేకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని గవర్నర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఎస్. కరుణాకర్ రెడ్డి, అశోక్ గౌడ్, తేజ అంబటి, జవ్వాజి దిలీప్, ఎర్రవల్లి జగన్, భాను ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని కలిసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేష్ బాబు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 2:** రిజర్వేషన్లలో న్యాయం చేయాలని ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సవరించి రోస్టర్ పాయింట్లను మార్పు చేసి మాలలతోపాటు 26 కులాలకు న్యాయం చేయాలని ఈరోజు ఉదయం మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించి చట్టంలోని లోపాలను వివరించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులుగోపోజు రమేష్ బాబు వర్గీకరణ విధానం వల్ల మాలలకు ఒక్క జాబ్ కూడా రావట్లేదు అని ఇది న్యాయమైన వర్గీకరణ కాదు అని అన్యాయమని వర్గీకరణ అని జీవో నంబర్ 99 ని సవరించాలి లేదా రద్దు చేయాలని లేకుంటే ఈ రోస్టర్ పాయింట్ విధానం వల్ల ఉద్యోగాలలో మాలలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని అన్ని కులాలకు కేటాయించిన



విధంగా రోస్టర్ పాయింట్ 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని కోరారు వర్గీకరణ చట్టం అమలులోకి రాకముందు విడుదలైన నోటిఫికేషన్లో పాత పద్ధతిని కొనసాగించాలని బీటెక్ ఎంబిబిఎస్ పిహెచ్డి అడ్మిషన్లలో వర్గీకరణ అమలు చేయకూడదని మంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగింది

# మద్యం మీద ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 2 :** ప్రెస్ మీట్ ఏ తెలంగాణ భవన్ మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్ మద్యం మీద వచ్చే ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం రకరకాల ప్రయత్నాలు చేస్తోంది ఎక్సయిజ్ పాలసీ గడువు నవంబర్ దాకా ఉండగా ఇపుడే కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది దరఖాస్తు ధరను రెండు లక్షల రూపాయల నుంచి 3 లక్షల రూపాయలకు పెంచుతున్నారు .బెల్ట్ షాపులు లేకుండా చేస్తామని అడుగడుగునా మద్యం షాపులు తెరవాలని ప్రణాళిక వేస్తున్నారు మద్యం మాఫియా ను పెంచిపోషించి కల్లు దుకాణాలను మూసి వేసే కుట్ర చేస్తున్నారు ..కల్తీ కల్లు నివారణ పేరిట లిక్కర్ మాఫియా ను ప్రోత్సహిస్తున్నారు .కల్తీ మద్యాన్ని ఈ ప్రభుత్వం అరికట్టడం లేదు .ఖజానా నింపుకోవడానికి గ్రామ గ్రామాన మద్యం దుకాణాలు తెరుస్తున్నారు మద్యం టెట్రా ప్యాక్ లు తెస్తూ మద్యాన్ని ఏరులై పారేలా చేస్తున్నారు కల్తీ కల్లు పేరిట గౌడ సోదరులను ఈ ప్రభుత్వం పెంచి పోషిస్తోంది .సిగాచీ లో ప్రమాదం జరిగి 54 మంది మరణిస్తే ఆ యాజమాన్యం పై చర్యలు లేవు .అరెస్టులు లేవు రెండు షాపుల్లో కల్తీ కల్లు ఘటనలు జరిగిందనే పేరు తో మొత్తం కల్లు దుకాణాలపై దాడులు చేసి భయభ్రాంతులు చేస్తున్నారు ఊరు పేరు లేని మద్యం కంపెనీల నుంచి మద్యాన్ని కొనుగోలు చేసేలా కొత్త ఎక్సయిజ్ పాలసి రూపొందిస్తున్నారు మద్యం షాపుల లైసెన్స్ ల గడువును రెండు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాలకు పెంచే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది మద్యం ఆదాయం పెంచుకునేందుకు అక్రమ మార్గాలకు ప్రభుత్వమే పూనుకోవడం దుర్మార్గం కల్లు దుకాణాలను మూసి వేసే కుట్రను అడ్డుకుని తీరుతాం .కేసీఆర్ హాయం లో ఈత తాటి వనాలను పెంచాం .వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం సొసైటీ లకు కేటాయించడం లేదు ప్రజలపై భారం పడేలా మద్యం పాలసీని మారిస్తే ఊరుకునేది లేదు కాంగ్రెస్ మేనిఫెస్టో లో గౌడ సోదరులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా కూడా చెల్లించడం లేదు కల్లు దుకాణాలపై ఆంక్షలు విధిస్తే వీటి పై ఆధారపడిన పది బీసీ కులాలు నష్టపోతాయి గ్రామానికో మద్యం షాప్ పెట్టాలని ప్రయత్నిస్తే ప్రతిఘటన తప్పదు హైదరాబాద్ నుంచి కల్లు దుకాణాలు తరలించి చూడండి .బీసీ కులాల సత్తా ఏమిటో చూపిస్తాం మమ్మల్ని తక్కువగా అంచనా వేయొద్దు .అన్నిటికి తెగించి కొట్లాడుతాము శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ ఓ సామాజిక వర్గం పై కాంగ్రెస్ ప్రభుత్వం కత్తి కట్టినట్టు వ్యవహరిస్తోంది కేసీఆర్ హాయం లో ఉన్న కల్లు దుకాణాలే ఇపుడు




ఉన్నాయి అపుడు లేని కల్లు కల్తీ ఇపుడు ఎందుకు జరుగుతోంది కల్తీ కల్లు దోషులెవరో తేలక ముందే కల్లు దుకాణ దారులను ఎక్సయిజ్ అధికారులు వేధిస్తున్నారు రెస్టారెంట్లలో ,నూనె కర్మాగారాల్లో కల్తీ జరుగుతోంది .వాటి పై దాడులు జరుగుతున్నాయా ?పాల కల్తీ విపరీతంగా జరుగుతోంది .ఎవరి పై చర్యలు తీసుకున్నారు ?హైదరాబాద్ లో కల్లు దుకాణాల పై ఆధారపడి లక్షా యాభై వేల మంది బతుకుతున్నారు వారి పొట్ట గొట్టే ప్రయత్నాన్ని సహించం కల్తీ కల్లు అరికట్టడానికి దుకాణాల్లో థర్డ్ పార్టీ విచారణ జరిపించాలి కల్తీ కల్లు ను నిర్ధారించేందుకు సరైన విధంగా శాంపిల్స్ సేకరించడం లేదు గౌడ కుటుంబాలను వేధిస్తే అందరం రోడ్లపైకి వస్తాం ఇప్పటికైనా ప్రభుత్వం కల్లు దుకాణాల పై వేధింపు చర్యలు ఆపాలి

# ధర్మపురి కాలనీలోని సిసి రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారులు సిసి రోడ్ల నిర్మాణ సమయంలో తప్పనిసరిగా పర్యవేక్షణ ఉండాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్ణీత సమయంలో సిసి రోడ్డుకు కావలసిన క్యూరింగ్ ని అదే విధంగా సిసి రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు, ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్,భాస్కర్ గుప్త,అనిల్,గోపాల్ రెడ్డి, దర్శన్ రెడ్డి,రుమీ,సునీత, భువన,మాధవి పాల్గొన్నారు,

# ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి కృషి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ రెడ్డి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీల అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉజ్జయిని మహంకాళి నగర్ అసోసియేషన్ కార్యాలయ అభివృద్ధి కోసం రూ.50 వేల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అనిల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డివిజన్ వారీగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్ అభివృద్ధి విషయంలో తన వంతు పాత్రను నిరంతరం పోషిస్తానని స్పష్టం చేశారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**ఉప్పల్ -నవభూమి:** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం రామంతపూర్ లోని స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా హాజరై పట్టాలను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో కళాశాల చైర్మెన్ సురేష్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, కంచర్ల సోమిరెడ్డి,పిల్లి నాగరాజు,గుడి మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రూ.5 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

## ■ అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నాగారం, జూన్ 2,(నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య లోపానికి కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కృషి చేస్తున్నామని దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ నాలుగో వార్డు ఇందిరమ్మ కాలనీలో మార్కెట్ యార్డ్ దగ్గర కేఎల్ఆర్ వాటర్ ఫిల్టర్ నుంచి సైదులు ఇల్లు వరకు 5లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు బండ్లగూడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి యాదగిరి గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముప్పా రామారావు మాట్లాడుతూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మరిన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మాజీ ఉపాధ్యక్షులు గోవింద్ సింగ్, 4వ వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ దిలీప్ కుమార్, బి



బ్లాక్ ప్రెసిడెంట్ ఈగశ్వేత, మాజీ వార్డ్ మెంబర్ బత్తుల సునీత సైదులు, మాజీ వార్డ్ మెంబర్ మణిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బజరంగ్ లాల్, కిషన్ సింగ్,1వ వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ శ్రీను, కొత్త రాజేశ్ గౌడ్, పోలు సాయి గౌడ్, వేణు గోపాల్ రెడ్డి, 4వ వార్డ్ మహిళా ప్రెసిడెంట్ బాలమణి, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు కాలనీ వాసులు పాల్గొన్నారు

# క్రీడా కాన్‌క్లేవ్‌ను ప్రారంభించిన రాష్ట్ర క్రీడా, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 2:** ఈ కార్యక్రమంలో షాట్ చైర్మన్ శివసేన రెడ్డి,క్రీడా సలహాదారు జితేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, ,జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడా ప్రముఖులు, క్రీడా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.











# ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమైన రైతు కమిషన్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 2:** చెరువులు, కుంటల పరిరక్షణ, గ్రౌండ్ వాటర్ పెంపుకు చేపట్టాల్సిన అంశాలపై చర్చించిన కమిషన్. రైతు కమిషన్ ఆధ్వర్యంలో త్వరలో సమావేశం ఏర్పాటు.. సమావేశానికి హాజరుకావాలని మంత్రిని కోరిన కమిషన్ సమగ్ర పాలసీ తోనే చెరువులు, కుంటల అభివృద్ధి. రాష్ట్ర సచివాయలంలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ అయ్యింది. ఈ భేటీలో కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి వున్నారు. ఇప్పటి వరకు రైతు కమిషన్ చేసిన కార్యక్రమాలను వివరించడంతో పాటు రాష్ట్రంలో చెరువులు,కుంటల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై మంత్రికి కమిషన్ సూచనలు చేసింది. మైనర్ ఇరిగేషన్ కింద ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణకు వెంటనే నీటి నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయాలనీ చెప్పింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడా నీటి సంఘాలు వున్న అంశాన్ని గుర్తుచేసింది.గ్రామీణ స్థాయిలో రైతులు సంఘటితమై చెరువులను కాపాడుకునే వారని, ఐతే గత పదేండ్ల కాలంలో రాష్ట్రంలో ఉన్న చెరువులు కుంటలు అన్యాక్రాంతమయ్యాయని వివరించింది. కొన్ని చోట్ల కబ్జాదారులు ఆక్రమించి లే ఔట్లు వేయడం, వాటర్ బాడీస్‌కు వచ్చే క్యాచ్ మెంట్ ఏరియాల్లో భారీగా కాల్వలు దెబ్బతినడం, మాయమవడం జరిగాయని వివరించింది. ఐతే ప్రధానంగా చెరువులు కుచించుకపోవడం, గ్రౌండ్ వాటర్ లెవల్స్ పడిపోవడం జరిగిందని వివరించింది. రాష్ట్రంలో చెరువులు కాపాడుకుపడానికి సమగ్రమైన పాలసీ ఉండాలని రైతు కమిషన్ తెలిపింది.ఆ పాలసీని కమిషన్ తయారు చేయనున్నట్లు వివరించింది. నిపుణులతో పాలసీ కి సంబంధించి ప్రసెంటేషన్ మీటింగ్ త్వరలో కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకావాలని కమిషన్ కోరింది. కమిషన్ ఆహ్వానంకు మంత్రి ఉత్తమ్ సానుకూలంగా స్పందించినట్లు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

## బీసీలుగా 26 ఉప కులాలను గుర్తించాలి

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 26 ఉప కులాలను బీసీలుగా గుర్తించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్ శనివారం బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్‌ను కోరారు. ఖైరతాబాద్‌లోని ఆయన కార్యాలయంలో నిరంజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రమేష్, ఈ విషయంపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ 26 ఉప కులాలను బీసీలుగా గుర్తించడం వల్ల వారికి విద్య, ఉద్యోగ అవకాశాల్లో లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలని నిరంజన్‌ను అభ్యర్థించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన నిరంజన్, ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రాఘవేంద్ర పాల్గొన్నారు

## రాయల్ ఎన్‌క్లేవ్ కాలనీ సమస్యల పరిష్కారాన్ని కృషి: కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని రాయల్ ఎన్‌క్లేవ్ కాలనీ నివాసితులు సమావేశమై తమ ప్రాంతంలో అంతర్గత రహదారి నంబర్ 7 మంజూరుకు సంబంధించి ఒక ప్రాతినిధ్యాన్ని సమర్పించారని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు. శనివారం కాలనీవాసులు కార్పొరేటర్ జితేందర్ నాథ్‌తో సమావేశమైనారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు రోడ్డు పరిస్థితులు తక్షణ అభివృద్ధి పనుల ఆవశ్యకత గురించి తమ ఆందోళనలను వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సమీక్షించి, వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చానని కార్పొరేటర్ రాజు జితేంద్ర తెలిపారు

## కృష్ణానదిపై సాగునీటి ప్రాజెక్టుల గురించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 2:** పాలమూరు రంగారెడ్డి మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పైన సమీక్షించిన ఉపముఖ్యమంత్రి. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, తూడి మేఘారెడ్డి, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, యెన్నం శ్రీనివాస రెడ్డి, ప్రాజెక్టు సీఈ విజయ భాస్కర్ రెడ్డి తదితరులు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఉద్దండాపూర్ వరకు పొడిగించడంతోపాటు నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించిన ఉపముఖ్యమంత్రి

# గాగ్గిల్లాపూర్‌లో రూ.20కోట్ల ప్రభుత్వ భూమి స్వాహా














**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 2:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలో గాగిల్లాపూర్ నందు ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పేరట విల్లాల నిర్మాణం నందు ఉస్మాన్ కుంట ఎఫ్టీఎల్ బఫర్ జోన్ ఆక్రమణ అక్రమ విల్లాస్ నిర్మాణాలు సర్వేనెంబర్ 214 ప్రభుత్వ భూమి ఆక్రమణ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి దుండిగల్ ఎంఆర్ఓ, కమిషనర్ కార్యాలయంలోచర్యలుతీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ ఆంజనేయులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 201,202,203,204,205,206,207,208,212%జూ%, గాగిల్లాపూర్ గ్రామం, దుండిగల్ మండల్లో (proc No 2975/MED/PLG/HMDA/2021) హెచ్ఎండిఏ అనుమతులతో 70 ఎకరాల్లో 800 విల్లాస్ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. వెంకట ప్రణిత్ ప్రణవ్ గ్రోవ్ వారు 70 ఎకరాల్లో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. హెచ్ఎండిఏ ప్రాథమిక అనుమతులు ఆధారంగా ఈ ప్రాజెక్టు మధ్యలో ఎండి ఉస్మాన్కుంట (lakeID2800/EN%16) విస్తీర్ణం 6.816 ఎకరాల్లో ఉన్నది ప్రాజెక్టు మధ్యలో చెరువు ఉన్నందున ఇరిగేషన్ శాఖ నుండి అనుమతులు తీసుకున్నారు, అదేవిదంగా చెరువును ప్రణీత్ వారు దత్తత తీసుకున్నామని పేరుతో చెరువు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ కాపాడకుండా ఎఫ్టిఎల్లో ఏడు మీటర్లు పూడ్చుడం బఫర్ జోన్ లో విల్లాస్ నిర్మాణం చేయడం చెరువు యొక్క బఫర్ జోన్ లో 8 విల్లాలు నిర్మాణం పూర్తి దశకు వచ్చినాయి, అంతేకాకుండా రెండు నాళాల్లో ఒక నాలా ఆక్రమణకు గురైంది మరొక్క నాలా ఇష్టారాజ్యంగా మార్చుకొని నిర్మాణ పనులు చేయడం బఫర్ జోన్ లో రోడ్ల నిర్మాణం షెడ్ల నిర్మాణం విల్లాస్నిర్మాణంజరుగుతున్న ఇరిగేషన్ రెవెన్యూ అధికారులకు తెలిసినా కూడా చర్యలుతీసుకోకుండా సహకరిస్తున్నారు,ఈ విధంగా చెరువు యొక్క మౌలిక స్వరూపం మార్చడమే కాకుండా ఎఫ్టిఎల్ -బఫర్ జోన్ నందు అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, 214లో20 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం ఆక్రమణ: సర్వేనెంబర్ 214 నందు ప్రభుత్వ స్థలం ప్రణీత్ ప్రణవ్ ఎంట్రన్స్ వైపు నుంచి చెరువు నాల దాకా దాదాపు రెండు ఎకరాలు ఆక్రమించుకున్నట్టు క్లియర్గా రెవెన్యూ స్కెచ్ ప్లాన్ లోకనిపిస్తుంది. ఈఆక్రమించుకున్న స్థలం నుంచి ప్రాజెక్టులోకి అప్రోచ్ రోడ్డు గా వేసుకున్నారు అని, విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణానికిరోడ్డుగా వాడుకుంటున్నారు కావున తక్షణమే సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి కాపాడాలని, ప్రభుత్వ భూమి కబ్జా గురించి దుండిగల్ రెవెన్యూ అధికారులకు తెలిసిన చర్యలు తీసుకోలేదని అన్నారు. ఉస్మాన్ కుంట ఎఫ్టిఎల్ బఫర్ జోన్ ఆక్రమణ అక్రమ నిర్మాణాలు మరియు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న ప్రణీత్ గ్రూప్ పై చట్ట పరంగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ భూమి చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబరీ ఆంజనేయులు, శ్రీనివాస్, అరుణ్ రావు, చందు, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివరేజ్ లైన్ పనులను ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే



**ఉప్పల్ -నవభూమి:** రామంతపూర్ డివిజన్‌లోని వెంకట్ సాయి నగర్,సత్యా నగర్,రామ్ శంకర్ నగర్‌లలో శివరేజ్ లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని,కోటి రూపాయల నిధులతో శివరేజ్ లైన్ పనులను ప్రారంభించారు. తమ వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా శివరేజ్ లైన్ సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రామంతపూర్,బాగాయత్ ప్రాంత ప్రజలు,ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సాధనలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి కృషి ఎంతో ఉందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ..ఎంపీ,ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయనీ, వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు,బోసాని పవన్ ,ముత్తినేని జగదీష్, రేవు నరసింహ,సంతోష్ గుప్తా, కుమార్ స్వామి, నారాయణదాసు,వేముల తిరుపతయ్య,పడిగం నాగేష్, అల్లాడి నిరంజన్,కల్మకల లింగం,బద్రీనాథ్, ఇలిటం నరసింహారెడ్డి,తమ్మలి రవి, పత్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఐడీఎల్ చెరువు వద్ద గంజాయి,ఎండీఎంఏ పట్టివేత



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2 :** కూకట్ పల్లిలోని ఐడీఎల్ చెరువు వద్ద గంజాయి, నిషేధిత డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 1.175 కిలోల గంజాయి, 1.262 కిలోల పోపీ స్ట్రా, 18 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కూకట్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఐడీఎల్ చెరువు సమీపంలో కొంతమంది వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు పోలీసులు అక్కడ తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారు రాజస్థాన్‌కు చెందిన కచ్చావ కాలు రామ్ (27), శ్యామ్‌లాల్ బిష్ణోయ్ (27), అనిల్ బిష్ణోయ్ (22) అని తెలిసింది. వారి బ్యాగులను తనిఖీ చేయగా, గంజాయితో పాటు పోపీ స్ట్రా మరియు ఎండీఎంఏ డ్రగ్స్ లభ్యమయ్యాయి. నిందితులు గంజాయిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారు, ఎవరికి విక్రయించాలనుకుంటున్నారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ మేరకు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 1007బై2025 కింద ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 20(బీ)(ఐఐ)(ఏ), 27, 8(సీ)ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు

# కౌకూర్‌లో బస్టాండ్ వద్ద డ్రైనేజీ సమస్య శాశ్వతంగా పరిష్కరించడానికి కృషి

## సామాజిక కార్యకర్త మల్లికార్జున్





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** అల్వాల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని 133 డివిజన్ కౌకూర్ బస్టాండ్ లో డ్రైనేజీ సమస్య శాశ్వతంగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని సామాజిక కార్యకర్త తు డిమల్ల మల్లికార్జున్ తెలిపారు. శనివారంఈ మేరకు మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్‌ల చురుకైన నాయకత్వంలో కౌకూర్ బస్ స్టాప్ వద్ద దీర్ఘకాలంగా ఉన్న మరియు ప్రమాదకరమైన భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామని చెప్పారు. పనులను నిర్వహించడానికి వేగవంతమైన ప్రతిస్పందన మరియు విలువైన మద్దతు కోసం డి.ఇ. రఘు మరియు అంకితమైన హైడ్రా బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ అభివృద్ధి కౌకూర్ నివాసితులు మరియు ప్రయాణికులకు పారిశుధ్యం, భద్రత రోజువారీ సౌలభ్యాన్ని మెరుగుపరచడంలో అర్థవంతమైనపురోగతిని సూచిస్తుందని మల్లికార్జున్ చెప్పారు. పనులు తూర్పు త్వరితగతిన నిర్వహించడానికి కృషిచేసిన కార్పొరేటర్ జితేంద్రనాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు

# మలబార్‌లో అద్వితీయమైన ఆభరణాల ప్రదర్శన




**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2 :** కూకట్ పల్లిలోని మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో శనివారం నుంచి అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన ప్రారంభమైంది. ఆగస్టు 10 వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాలతో కూడిన ప్రత్యేక డిజైన్లను అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శనను మలబార్ గోల్డ్, డైమండ్స్ ఉన్నతాధికారులు, వినియోగదారులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో మైన్ సర్టిఫైడ్ వజ్రాభరణాలు, ఎరా అన్‌కట్ వజ్రాల శ్రేణి, ప్రెష్యా జాతి రత్నాభరణాలు, హస్తకళతో కూడిన ఎత్నిక్స్ ఆభరణాలు, భారతీయ సంప్రదాయ ఆభరణాలైన డివైన్ వ చిన్నారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్టార్లెట్ ఆభరణాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ ప్రదర్శన సందర్భంగా ఆగస్టు 8 వరకు బం , రత్నాభరణాల తరుగు చార్జీలపై 30 శాతం తగ్గింపును, వజ్రాభరణాల విలువపై 30 శాతం వరకు డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మలబార్ గోల్డ్, డైమండ్స్ తమ వినియోగదారులకు పారదర్శక ధరల పట్టీ, జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారంపై 100 శాతం విలువ, బీఐఎస్ హెచ్‌యూఐడీ హాల్‌మార్క్ ధ్రువీకరణ, అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల పరీక్షలు వంటి 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తోంది. 1993లో కేరళలో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం 13 దేశాల్లో 400కు పైగా షోరూంలతో ప్రపంచంలోనే ఆభరణాల రంగంలో ఆరవ స్థానంలో ఉంది.

# ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు

- రూ.2కోట్ల 47లక్షలతో సీసీ రోడ్ల,స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం
- కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్-నవభూమి:** ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని విజయపురి కాలనీ,సరస్వతి కాలనీ,సెవెన్ హిల్స్ కాలనీ,గణేష్ నగర్,శాంతి నగర్,పద్మావతి కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.1కోటి 82లక్షలు, స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ఉప్పల్ హిల్స్ కాలనీలో రూ 65 లక్షలు నిధులు మంజూరు చేయించి కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజిత పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు.ఈకార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్,న్యూ విజయపురి కాలనీ అధ్యక్షులు లేళ్ల వెంకటేష్,నాగి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,నర్సింహ,ఉప్పల్ హిల్స్ కాలనీ వాసులు దుర్గం నవీన్ యాదవ్,గోవింద్ కుమార్ స్వామి,సల్లా ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్,అక్కు రవి,టి శ్రీనివాస్ రెడ్డి,సంతోష్ రెడ్డి, రాజు చారి,మహేందర్,టి విజయ్ సింగ్.ఎం సత్యనారాయణ చారి.ఎం సుధాకర్ రెడ్డి, శ్రీనివాసుచందు, విమల్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు

# సోషల్ మీడియా కార్యకర్తలు సమర్థవంతంగా పని చేయాలి

- పార్టీ వాణిని బలంగా వినిపించాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** పార్టీ వాణిని ప్రజల్లో బలంగా వినిపించేందుకు సోషల్ మీడియా కార్యకర్తలు సమర్థవంతంగా పని చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలతో శ్రీహేమదుర్గా భవన్లో గల కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ...పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమం సోషల్ మీడియా ద్వారా వేగంగా ప్రజలకు చేరుతుందని, ఈ వేదికను ఒక ఆయుధంలా ఉపయోగించి పార్టీ వాణి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా చేరవేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించిన ఆయన, త్వరలోనే నియోజకవర్గానికి కొత్త కమిటీని నియమిస్తామని తెలిపారు.

# పచ్చని తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలి

- మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** పచ్చని తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు . శనివారం అల్వాల్ డివిజన్ పరిధిలో ని చిన్న రాయునీ చెరువు కట్ట పై శనివారం మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం లో మొక్కలు నాటారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం మన బాధ్యత. ఈరోజు నాటిన మొక్కలు రేపటి తరం కోసం ఉపయోగకరంగా మారతాయి” అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రతి ఒక్కరి చొరవతో మొక్కలు నాటే ఈ ఉద్యమం మరింత విస్తరించాలని తెలిపారు . మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినందుకు నిర్వాహకులను అభినందించారు .

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో పాటు స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి , హార్టికల్చర్ మేనేజర్ ప్రవీణ , స్థానిక కాలనీవాసులు, నాయకులతో కలిసి చెట్లు నాటారు.పర్యావరణ పరిరక్షణ కమిటీ సభ్యులు భోగ విష్ణుమూర్తి , స్థానిక కాలనీవాసులు, లక్ష్మణరావు, పెద్ది రమేష్, సురేందర్ రెడ్డి, నాగరాజు, పి.బి. చారి, బిఆర్ఎస్ నాయకులు మురుగేష్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, సురేందర్ రెడ్డి, శరణగిరి, యాదగిరి గౌడ్, సర్వేనరేష్, సురేష్, అరుణ్, రెహమత్, ఆరీష్, లోకేష్, మహేష్, శోభ వీణ, నరసమ్మ మరియు పలువురు మహిళలు, యువత, కాలనీవాసులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బాలానగర్ సీఐ నరసింహారాజు చొరవ

## చదువుల ఒత్తిడితో పారిపోయిన బాలికకు కౌన్సెలింగ్

## సమయస్ఫూర్తితో స్పందించిన సిఐ పై స్థానికులు ప్రశంసలు






**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** చదువుల ఒత్తిడిని తట్టుకోలేక పాఠశాల నుంచి పారిపోయిన 12ఏళ్ల బాలికను బాలానగర్ సీఐ నర్సింహరాజు రక్షించి తల్లికి అప్పగించారు. శనివారం ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం%ొ% చింతల్ చెరుకుపల్లి కాలనీవాసులు శివారెడ్డి, నాగలక్ష్మి దంపతుల కుమార్తె చంద్రిక (12) లిటిల్ స్కాలర్ హైస్కూల్ 6వ తరగతిలో చదువుతోంది. శనివారం ఉదయం తల్లిదండ్రులు పనికి వెళ్లగా, చంద్రిక స్కూల్‌కు బయలుదేరింది. అయితే సరిగా మార్కులు రాకపోవడంతో ఉపాధ్యాయులు మందలించగా మనస్తాపం చెంది, స్కూల్‌కు వెళ్లకుండా ఒంటరిగా రోడ్డుపై నడుస్తూ వెళ్తోంది. అటుగా వెళ్తున్న సీఐ నర్సింహ రాజు ఫుట్ పాత్‌పై రోదిస్తున్న బాలికను గమనించి ఆపి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే బాలిక తల్లిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి ఆమెకు అప్పగించారు. సీఐ సమయస్ఫూర్తితో స్పందించడంపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

# సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం రజతోత్సవం

## బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావుకు సన్మానం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** కేపీహెచ్బీ కాలనీ మూడో ఫేస్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం రజతోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు సన్మానం చేసి మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గంగిరెడ్డి, కార్యదర్శి జి.పి. కోటేశ్వరరావు, క్రీడా కార్యదర్శి సి. సదాశివరెడ్డి, కోశాధికారి వెంకటయ్య, సభ్యులు నంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడి చేసిన పోలీసులపై కేసులు నమోదు చేయాలి

## ■ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2 :** మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల కొండాఉరం గ్రామానికి చెందిన దళితులపై దాడి చేసిన చేగుంట ,బైంసా పోలీసులపై హత్యా నేరంతో పాటు, ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ డిమాండ్ చేశారు . పోలీసుల దాడికి గురై జైలు నుండి విడుదలైన బోనాల కొండాపురం గ్రామానికి చెందిన దళిత కుటుంబాన్ని డిబిఎఫ్ బృందం శనివారం నాడు పరామర్శించి. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి .శంకర్ మాట్లాడుతూ జూన్ 18న బైంసా పోలీసులు ఒక కేసు విచారణ పేరుతో మఫ్టిలో వచ్చి దళిత యువకుడై సురేష్ కు మరో యువకుడితో పెట్రోల్ తీసుకురమ్మని ఫోన్ చేసి పిలిపించుకొని విచక్షణ రహితంగా చిత్రహింసల గురి చేయడంతో బాలుడు భయపడి తప్పించుకొని తన ఇంటికి పరిగెత్తి తన తల్లిదండ్రులకు దళితవాడ ప్రజలకు చెప్పడంతో దళితులంతా బస్టాండ్ దగ్గరకు వచ్చి మఫ్టీలో వచ్చిన వారిని పట్టుకునేందుకు ప్రయత్నం చేయగా ఒక్కరు దొరికి మరో ముగ్గురు పరారయ్యారు. దళితుల చేతికి చిక్కిన మఫ్టీ లో ఉన్న వ్యక్తి నేను పోలీసు అని చెప్పగానే దళితులందరూ ఆ వ్యక్తిని గ్రామ తాజా మాజి సర్పంచ్ కు అప్పగించారు. దాంతో గ్రామ సర్పంచ్ చేగుంట పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. చేగుంట పోలీసులు ఎలాంటి విచారణ చేయకుండానే బంది అయినా పోలీస్ కానిస్టేబుల్ ను విడిపించి, బలవంతంగా తీసుకెళ్తా ఉంటే గ్రామస్తులు అడ్డుకొని అసలు దాడి చేసింది ఎవరు వచ్చిందెవరు ఎందుకు సురేష్ ను కొట్టారని నిలదీస్తే సమాధానం చెప్పకుండా చేగుంట పోలీసులు సైతం విచక్షణ రహితంగా లాఠీచార్జ్ చేసి దళితవాడపై తమ ప్రతాపాన్ని చూఅరన్నారు. ఈ దాడిలో అనేక మంది దళితులకు మహిళలకు గాయాలయ్యాయని,మఫ్టిలో వచ్చి దాడి చేసిన పోలీసులను చేగుంట పోలీసులు రక్షించే పేరుతో పోలీసులపైననే దాడి చేశారని 8 మందిదళితుల పై హత్యాయత్నం కేసులు పెట్టి జైలుకు పంపారని అరోపించారు. 8 మందిలో ఇద్దరు మహిళపై సైతం కేసు నమోదు చేశారని వివరించారు. దళిత మహిళ వజ్రవ్వ నుఅరెస్టు సమయంలో మగ పోలీసులు వెంట్రుకలు పట్టి లాగి జిపులో బలవంతంగా తరలించారని,మహిళ అరెస్టు సమయంలో మహిళా కానిస్టేబుల్ ఉండాలన్న చట్ట నిబంధనలను చేగుంట పోలీసులు తుంగలో తొక్కి పోలీసులమని అధికారంతో అక్రమంగా వ్యవహరించి లాఠీచార్జ్ చేసి దళితులను అక్రమంగా అరెస్ట్ చేసి హత్యాయత్నం కేసులు పెట్టి జైలు పాలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు శంకర్ చెప్పారు .వృద్ధుడైన మైసయ్య పై కేసు నమోదు తో పాటు,తన కుటుంబాన్ని జైలుకు పంపారనే బెంగతో జూన్ 24 గుండె పోటుతో మరణించాడని శంకర్ అవేదన వ్యక్తం చేశారు.దళితులపైన పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేసి దాడికి పాల్పడ్డ చెగుంట ఎస్ఐ చైతన్యరెడ్డి,బైంసా ట్రైని ఎస్.ఐ,కానిస్టేబుళ్ళ పై ఇ ఘటనలో పాల్గొన్న పోలీసులపై హత్యా నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అత్యాచారాలనిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు . అధికా దుర్వినియోగానికి పాల్పడ్డ ఎస్ .ఐ ,ఇతర పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.బాధితులను పోలీస్ స్టేషన్ లోకి తీసుకెళ్లి అక్కడ ఎస్సై చైతన్య రెడ్డి మీ మాల మాదిగలు ఇక మారరు ఇట్ల ఉంటారని తన కుల, అధికార అధికారాన్ని ప్రదర్శించి దళితులపై తప్పుడు కేసు నమోదు చేశారన్నారు. కనుక దళితులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు మొత్తం ఈ సంఘటన పైన సమగ్ర విచారణ జరిపేందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేక అధికారితో విచారణ జరపించాలని డిమాండ్ చేశారు. త్వరలో జిల్లా ఎస్పీని ,డిఎస్పిలను కలిసి ఫిర్యాదు చేస్తామని వివరించారు. అదేవిధంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్, జాతీయ ఎస్సీ కమిషన్ ,మానవ హక్కుల కమిషన్ లలో సైతం ఫిర్యాదు చేసి పోలీసులు అధికార దుర్వినియోగంపై పోరాటం చేస్తామని శంకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, బాధితులు బ్యాగరి చంద్రయ్య వజ్రమ్మ ,సురేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# కంటోన్మెంట్ ప్రాంతంలోని కాలనీలా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తాం

## ■ కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని కాలనీలన్నింటిలో సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తారని కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటర్ సభ్యురాలు భానుక నర్మదా తెలిపారు శనివారం 4 వ వార్డులో సిండికేట్ బ్యాంక్ కాలనీ లో కంటోన్మెంట్ బోర్డ్ నిధులు రూపాయలు 17 లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణపనులను కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ప్రారంభించారు ఈ సందర్భంగా కాలనీ వాసులు ఈ నిర్మాణ పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అలాగే తమ కాలనీ లో నెలకొన్న కొన్ని సమస్యలను బానుక నర్మద కు వివరించడం జరిగింది. అనంతరం నర్మద మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న అన్ని సమస్యలను అతి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు,అలాగే రాబోయే రోజుల్లో మన స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని కాలనీలను అభివృధి పధంలో నడిపిస్తాం భానుక మల్లికార్జున్ తెలిపారు . కార్యక్రమంలో బిజెపి వార్డ్ అధ్యక్షులు సచిన్ ఖాన్కే ,బిజెపి సీనియర్ నాయకులు విజయానంద్ ,టోపీ శంకర్ ,ప్రేమ్ కుమార్,రాజ్ మల్లేష్ మరియు కాలనీ కి సంబంధించి కాలనీ ప్రెసిడెంట్ వీరేశం, రాఘవ రావు,సుధీర్ కులకర్ణి, టి వి శర్మ,భిక్షం, రాఘవన్ మరియు తదితర కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది

# మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యం

- వారం రోజుల్లో 96 డెకాయ్ ఆపరేషన్లు
- అసభ్యకరంగా ప్రవర్తించిన 47 మందిపై కేసులు
- వెల్లడించిన సైబరాబాద్ వుమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ డిసిపి



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 2:** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో మహిళలు, చిన్నారుల భద్రత, రక్షణే ధ్యేయంగా ఉమెన్, చైల్డ్ సేఫ్టీ వింగ్ విస్తృత కార్యక్రమాలు చేపడుతోంది. జూలై 28 నుండి ఆగస్టు 2వ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను మహిళా, శిశు భద్రతా విభాగం (ఈఓడబ్ల్యు) డిసిపి కె.సృజన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వారంలో 96 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న 47 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. వివిధ మాధ్యమాల ద్వారా మహిళల నుంచి 22 ఫిర్యాదులు వచ్చాయి. నివారణ చర్యలలో భాగంగా 54 అవగాహన కార్యక్రమాలు, 4 కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ లలో భార్యాభర్తల వివాదాలకు సంబంధించి 24 కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చి, వారిని తిరిగి కలపడానికి ప్రయత్నించారు. యాంటీ-హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్ టియు) మానవ అక్రమ రవాణా, స్త్రీలను వేధించడం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల హక్కులు, భిక్షాటన, వెంటాడడం, సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలు, అత్యవసర హెల్ప్ లైన్ నంబర్లపై సుమారు 120 మందికి అవగాహన కల్పించారు. ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, డయల్ 100 ప్రాముఖ్యత, నేరాలకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ 1930 గురించి వివరించారు.

**సురక్ష కవచ్ కార్యక్రమాలు:**

పాఠశాలల్లో విద్యార్థుల భద్రత కోసం ఎస్సీఎస్సీ సహకారంతో 'సురక్ష కవచ్' పేరుతో పైలట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మానసిక, భౌతిక, సైబర్, రహదారి భద్రతపై ఇది దృష్టి సారిస్తుందని తెలిపారు. వివిధ పాఠశాలలలో విద్యార్థులు, బస్ డ్రైవర్ల కోసం రోడ్డు భద్రత, సైబర్ సేఫ్టీ, పోక్సో చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు, సైబరాబాద్ కమీషనరేట్ కార్యాలయాన్ని సందర్శించి భరోసా సెంటర్, ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ ల పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డాక్టర్ గజారావు భూపాల్ తో విద్యార్థులు పరస్పరం చర్చించారు.

## చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చి వేయడం తగదు





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 2:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్న 100 ఫీట్ రోడ్డు వైపు ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను మున్సిపల్ సిబ్బంది టౌన్ ప్లానింగ్ అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా షాపుల కూల్చివేశారు. కూల్చివేతలతో పేద ప్రజలు నష్టపోతున్నారు వారికి షాపులు కులగోట్టకముందు ఒక నెల రోజులు ముందే సమాచారం ఇవ్వాలని అధికారులకు కోరారు.. అయినా పట్టించుకోకుండా కూల్చి వేతలు కొనసాగిస్తున్నారు. చిరు వ్యాపారులకు తగిన సమయం ఇవ్వాలని సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కార్యదర్శిబి.వెంకట్రామయ్య.. మండల నాయకులు రాథోడ్ సంతోష్ అన్నారు

## పార్కు లను పరిశీలించిన జోనల్ కమిషనర్





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 2:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పార్కు లను కూకట్పల్లి జోనల్ కమీషనర్ పరిశీలించారు కాకతీయ నగర్ లోని పార్క్ ను డిప్యూటి కమిషనర్ నర్సింహ, హెల్త్ ఆఫీసర్, శానిటరీ అధికారులు సూపర్వైజర్ సిబ్బంది ఉన్నారు. జోనల్ కమీషనర్ మాట్లాడుతూ పార్క్ లను ఎప్పటికప్పుడు పరిశీలించారు

# అన్నిట్లో హస్తకళలు కీలక పాత్ర





**మేడ్చల్ - ఆగస్టు 2:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపాలిటీ గురు శిశ్య హస్టశిల్ప ప్రసిక్షన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ఈ సందర్భంగా మాజీ ఛైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ గురు శిష్య హస్త శిల్పం అనే పదాన్ని తెలుగులో మాస్టర్-అప్రెంటిస్ హ్యాండ్క్రాఫ్ట్ లేదా టీచర్-స్టూడెంట్ హ్యాండ్క్రాఫ్ట్ అని అనువదిస్తారు. ఇది సాంప్రదాయ భారతీయ చేతిపనుల నైపుణ్యాలను అందించే పద్ధతిని సూచిస్తుంది, ముఖ్యంగా హస్తకళలలో, ఇక్కడ ఒక మాస్టర్ ఆర్టిసన్ గురు ఒక విద్యార్థికి శిష్య ఆచరణాత్మక అనుభవం మార్గదర్శకత్వం ద్వారా శిక్షణ ఇస్తాడు. ఈవ్యవస్థ తరతరాలుగా సాంప్రదాయ పద్ధతులు కళాత్మకత కొనసాగింపును నిర్ధారిస్తుందనిగురు శిష్య పరంపర భారతదేశంలో చాలా కాలంగా కొనసాగుతున్న సంప్రదాయం, ఇక్కడ జ్ఞానం నైపుణ్యాలు, ముఖ్యంగా కళలు చేతి పనులలో, ఉపాధ్యాయుడి నుండి విద్యార్థికి నేరుగా అందించబడతాయి. హస్ట్ షిల్ప్ హస్తకళఇది కుండలు, నేత, శిల్పం, తోలు పని మొదలైన వివిధ సాంప్రదాయ చేతిపనులను కలిగి ఉంటుంది, ఇక్కడ వస్తువులను చేతితో తయారు చేస్తారు, తరచుగా స్థానికంగా లభించే పదార్థాలను ఉపయోగించి తయారు చేస్తారు. తెలుగు సందర్భంభారతదేశంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలలో, ఈ సంప్రదాయం చాలా ప్రబలంగా ఉంది, అనేక కుటుంబాలు సంఘాలు ఈ పద్ధతి ద్వారా వారి ప్రత్యేకమైన చేతిపనుల శైలులను కొనసాగిస్తున్నాయి.

**ఆధునిక ఔచిత్యం:**

ఆధునిక విద్యా వ్యవస్థలు ఉన్నప్పటికీ, గురు శిష్య సంప్రదాయం సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో సృజనాత్మకతను పెంపొందించడంలో, ముఖ్యంగా హస్తకళలలో కీలక పాత్ర పోషిస్తూనే ఉంది. లెదర్ పప్పెట్ తయారీ సింధే విజయ్ లెదర్ పప్పెట్స్ వంటి ఇన్స్టాగ్రామ్ ప్రొఫైల్లలో చూసినట్లు వంటి వివిధ చేతిపనులలో మీరు దీనికి ఉదాహరణలను కనుగొనవచ్చు . విశ్వకర్మ పథకం కూడా కళాకారులకు గుర్తింపు, ఆర్థిక సహాయం నైపుణ్య మెరుగుదల అందించడం ద్వారా దీనికి మద్దతు ఇస్తుంది. సాంస్కృతిక ప్రాముఖ్యత:ఈ వ్యవస్థ కేవలం నైపుణ్య సముపార్జన గురించి మాత్రమే కాదుబీ ఇది సాంస్కృతిక విలువల ప్రసారం, కళాత్మక సున్నితత్వాలు చేతిపనుల చరిత్ర మరియు సందర్భం యొక్క లోతైన అవగాహనను కలిగి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రఫిక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సత్తి రెడ్డి , హ్యాండీ క్రాఫ్ట్ డిపార్ట్మెంట్ మినిస్ట్రీ అఫ్ టెక్సటిల్స్ తెలంగాణ హైదరాబాద్ బ్రాంచ్ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్చాలా హెపిఓ చంచలిపాల్ రిసోర్స్ పర్సన్ సుహిత , జిహెచ్ఎస్ పిపి సభ్యులు మరిమళ , ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాగర్జన సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి

**కుత్బులాపూర్- ఆగస్టు 2:(నవభూమి ప్రతినిధి)** కుత్బులాపూర్ డివిజన్ 130 సాయిబాబా నగర్ లోరాసామల్ల యాదగిరి మాదిగ, సెల్వర్ శ్రీను మాదిగ అధ్వారంలోవృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఇతర ఆసరా పెన్షన్ దారులతో సమావేశం. ఆగస్టు 13 న హైదరాబాద్ లో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మహాగర్జనఅభినవ అంబేద్కర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకుమేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ, కో-ఇంచార్జ్ మునిరాతి అరుణ్ కుమార్ సమిష్టిగ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు, నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ ఎంఆర్పిఎస్, విహెచ్ పిఎస్ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో విహెచ్ పిఎస్, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరుగు మహాగర్జనను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో లక్ష్మి, బేగం,శేసమ్మ, మెహరణ, సజత బేగం, సూర్యకల, రాజలింగ, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 2:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నికార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈరోజు చర్చ్ గాగిల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు రంజిత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ గారిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## కూకట్‌పల్లి ఐడీఎల్ సరస్సు వద్ద పోలీసులు ఆకస్మిక తనిఖీలు

### సరస్సు పరిసరాల్లో రాత్రివేళల్లో యువకులు, మద్యం సేవించే వ్యక్తుల కదలికలపై నిఘా

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2 :** స్థానిక ప్రజల భద్రత, చట్టవ్యవస్థ పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తూ కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ కె.వి. సుబ్బారావు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. శనివారం సాయంత్రం ఐడీఎల్ సరస్సు పరిసర ప్రాంతాల్లో స్వయంగా పర్యవేక్షణ చేస్తూ, సిబ్బందితో కలిసి వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నేరాలు, అనుచిత కార్యకలాపాలు జరగకుండా, ముఖ్యంగా సరస్సు పరిసరాల్లో రాత్రివేళల్లో యువకులు, మద్యం సేవించే వ్యక్తుల కదలికలపై నిఘా కొనసాగుతున్నదని పోలీస్ అధికారులు తెలిపారు. పౌరుల భద్రత కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని సిఐ కె.వి. సుబ్బారావు స్పష్టం చేశారు.





# ప్రజా సమస్యల పరిష్కానికి కృషి

### ■ ఎమ్మెల్యే కెపి వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 2:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే ని కలిసేందుకు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, నాయకులకు తన క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ స్వయంగా వారి సమస్యలను తెలుసుకుంటూ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించేందుకు కృషి చేస్తున్నారు.. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఎమ్మెల్యేకు జరుపుకునే శుభకార్యక్రమాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజవర్గం నుండి వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో షిఫ్టింగ్ విధానం కాకుండా రెగ్యులర్ తరగతులు నిర్వహించాలి

### ■ యుఎస్ఎఫ్ఐ




**కుత్బుల్లాపూర్- ఆగష్టు 2:(నవభూమి ప్రతినిధి)** ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించి , లెక్చరర్స్ ను కేటాయించాలిజిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి యుఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ. కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల షిఫ్టింగ్ విధానం రద్దు చేసిన పూర్తి స్థాయిలో తరగతులు నిర్వహించాలని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ మాట్లడుతూ. షిఫ్టింగ్ విధానం తీసేసి పూర్తిస్థాయిలోతరగతులునిర్వహించాలి. ప్రస్తుతం ఈ షిఫ్టింగ్ పద్ధతి ద్వారా చాలామంది విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితి నెలకొన్నది ప్రస్తుతం ఈ షిఫ్టింగ్ పద్ధతి ద్వారా ఉదయం 9 నుంచి 1:00 వరకు ఇంటర్ తరగతులు. ఒకటిన్నర నుంచి ఐదు గంటల వరకు డిగ్రీ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఈ షిఫ్టింగ్ పద్ధతి కాకుండా ఉదయం 9 నుంచి 4:30 వరకు పూర్తిస్థాయిలో తరగతులు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించి. లెక్చరర్స్ ను కేటాయించాలి. అదేవిధంగా విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అదేవిధంగా రాష్ట్రంలో గత 10 యేండ్ల నుండి ఫీజు రీయంబర్స్ మెంట్స్ ,స్కాలర్ షిప్స్ 7200 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం విడుదల చేయాలని, వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం మరింత కేంద్రీకరణ పెట్టాలని అన్నారు. కార్పోరేట్,ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు లక్షల రూపాయల పెంచుతున్నారని వాటిని ప్రభుత్వం నియంత్రించేందుకు చట్టం చేయాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు లేని పక్షంలో విద్యార్థుల అందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అదే విధంగా కూకట్పల్లి జూనియర్ ,డిగ్రీ కళాశాలకి సొంత భవనం నిర్మించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి,గణేష్, సాయి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ వద్ద జరిగిన బిజెపి ధర్నాకు తరలివెళ్లిన దుండిగల్ మున్సిపల్ బీజేపీ శ్రేణులు




**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 2:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న మున్సిపల్ బీజేపీ శ్రేణులు తెలంగాణ బీజేపీ బీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ 42% కోటాలో 10% ముస్లింలను చేర్చడాన్ని వెతిరేకిస్తూ బీజేపీ దర్నా కేంద్రం లో నరేంద్ర మోడీ సారద్యంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగభద్ధమైన బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్యాయంగా బీసీ కోటాకు గండి కోట్టి ముస్లింలకు పంచడం అన్యాయం అన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ వర్గాలైన ముదిరాజ్,గంగపుత్ర, మున్నూరు కాపు,విశ్వకర్మ,నాయి,రజక,పద్మశాలిలకు ఇచ్చిన హామీలు ఏమయినాయి అని నిలదీసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావ్ దీన్ని వెంటనే విరమించుకోక పోతే రేవంత్ సర్కార్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది



హేచ్చరిక చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారి , మున్సిపల్ ప్రధాన కార్యదర్శి తురాయి భాను గౌడ్, సీనియర్ నాయకులు దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, యువమోర్చ నాయకులు మేడ్చలం అతీష్ బాబు, అల్లూరి విష్ణు, గణేష్, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు గంగా

# ప్రాథమిక వైద్య సేవల పునరుద్ధరణకు సహకారం అందిస్తాం :ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 2:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ యుపిహెచ్ సి అభివృద్ధి కోసం నేడు వైద్యాధికారి డా. నవనీత ఎంపి హెచ్ డ్ల ఎఫ్ ఎఎన్ఎం సిబ్బందితో కలిసి, ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మౌలిక వసతుల మరమ్మతులు, ఆధునీకరణ అవసరాలను ఆమె వివరించారు. గతంలో ఫర్నిచర్, మరుగుదోడ్లు, ఇతర వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే తన స్వంత నిధులతో సహాయపడ్డారని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం అవి పాక్షికంగా ధ్వంసమై మరమ్మతులకు అవసరం ఏర్పడిందని తెలిపారు. విషయాన్ని సమగ్రంగా పరిశీలించిన ఎమ్మెల్యే , ప్రజారోగ్యం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొంటూ, అవసరమైన మౌలిక వసతుల పునరుద్ధరణకు తగిన సహాకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఆసుపత్రి సేవలు మరింత మెరుగవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వరం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





**కుత్బుల్లాపూర్- ఆగష్టు 2:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలోని 129 సూరారం డివిజన్ నెహ్రూ నగర కు చెందిన మహమ్మద్ ఉజైర్ కి రూ.2లక్షలు సంజయ్ గాంధీ నగర్ కు చెందిన మహేష్ కుమార్ పట్నాయక్ గార్లకు రూ. 1 లక్ష విలువగల ఎల్ఓసీ చెక్కులను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ చొరవతో సిఎం ఆర్ ఎఫ్ నిధుల ద్వారా మంజూరు చేయించి స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయనిధి ఆపత్కాలంలో అండగా నిలిచి, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సిఎం ఆర్ ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సిద్ధికి, ప్రభుదాస్, రవి పాల్గొన్నారు.


# ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు: నారి సీఈఓ శీలం అభిజ్ఞ






**ఖైరతాబాద్ ఆగస్టు 02 (నవభూమి ప్రతినిధి)** ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న వారికి తమ సంస్థ అవకాశాలను కల్పిస్తుందని నారి సిఇఒ శీలం అభిజ్ఞ తెలిపారు. ఉద్యోగులను, ప్రైవేటు కంపెనీలకు మధ్య తమ సంస్థ సమన్వయ కర్తగా వ్యవహారిస్తుందన్నారు . నిర్యుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం, మరో వైపు కంపెనీలకు కావాల్సిన మానవ వనరులను సమకూరుస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా వివిధ ప్రైవేటు రంగంలో ఫోర్త్ క్లాస్ ఎంపాయ్స్ ఉద్యోగాలు చేసేందుకు ఆసక్తి ఉన్న వారు తమను సంప్రదించాలని సూచించారు. ఉద్యోగాల కోసం చాలా మంది ఎంతో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే పలు కంపెనీలు కూడా మానవ వనరుల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. వీరిని ఒక వేదిక మీదకు తీసుకురావడంతో ఉద్యోగం, మానవ నరుల కొరతను తీర్చే అవకాశాలు ఉంటాయనే ఉద్దేశంతో తమ సంస్థ పనిచేస్తుందని వివరించారు. ముఖ్యంగా మహిళాలకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం ద్వారా వారుతమ కాళ్లపై తాము నిలబడేందుకు అవకాశాలు ఉంటాయని, కుటుంబాన్ని నడిపించే శక్తి వస్తుందని శీలం అభిజ్ఞ తెలిపారు. ఆసక్తి ఉన్నతమ కార్యాలయాన్ని 7386610882 సంప్రదించాలని కోరారు.

# ఇన్వెస్టిట్యూర్ సెరిమనీ - రేపటి నాయకులను గౌరవించే రోజు




**హైదరాబాద్ జులై2,(నవభూమి న్యూస్):** ఒక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ తన వార్షిక ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమాన్ని ఆగస్ట్ 2న, 2025న, ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం నూతనంగా ఎన్నికైన విద్యార్థుల క్యాబినెట్‌కు అధికార బాద్యతలు అప్పగిస్తూ, వారి నాయకత్వ గుణాలను పదిలపరిచే ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమానికి చైర్మన్ శ్రీ లక్ష్మా రెడ్డి మరియు వైస్-చైర్మన్ డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి హాజరై వేడుకకు మరింత ప్రభావాన్ని చేకూర్చారు. డా. గోపాల్ రెడ్డి దేశ ప్రసిద్ధ విద్యావేత్త, పర్యావరణ వేత్త, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్, ట్రస్మా జాతీయ సలహాదారు "విద్యారత్న" అవార్డు గ్రహీత. అలాగే, డైరెక్టర్లు శ్రీమతి శారదా , శ్రీనివాస్ రెడ్డి , సామరిటన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి దేవి ,మరియు ఒక్‌వుడ్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి సిరీష ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా ఆహ్వానించబడ్డారు. కార్యక్రమం కుమారి ఋతికా అందించిన ఆకర్షణీయ స్వాగత నృత్యంతో ప్రారంభమై, హైస్కూల్ గాయక బృందం అందించిన మధుర గీతాలతో కొనసాగింది. అనంతరం బ్యాడ్జింగ్ కార్యక్రమం ముఖ్య అతిథి మరియు ఇతర ప్రముఖుల చేతులమీదుగా నిర్వహించబడింది. దీని తర్వాత ఓత్ టేకింగ్ కార్యక్రమం ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జరిగింది, అందులో కొత్తగా బాధ్యతలు చేపట్టిన విద్యార్థి నాయకులు తమ పాఠశాల విలువలను పాటిస్తామనే శపథం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అనిల్ కుమార్ మాట్లాడుతూ, భారతదేశం నుంచి ప్రపంచాన్ని ప్రభావితం చేసిన గొప్ప నాయకుల ప్రస్థానాన్ని వివరించారు. విద్యార్థులు కూడా పెద్ద లక్ష్యాలను పెట్టుకుని కృషి చేయాలని ప్రేరణనిచ్చారు.వైస్ చైర్మన్ డా. గోపాల్ రెడ్డి తన ఉత్తేజభరితమైన ప్రసంగంలో, విద్యార్థులు చిన్ననాటి నుంచే నాయకత్వ గుణాలను అభివృద్ధి చేసుకోవాలని, వారి లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భాగస్వాములవ్వాలని తెలిపారు. సమాజానికి అవసరమైన నాయకులు విద్యాసంస్థల నుంచే రావాలన్నది ఆయన పిలుపు.

చైర్మన్ లక్ష్మా రెడ్డి , తన ముగింపు సందేశంలో, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సంవత్సరం ఇన్వెస్టిట్యూర్ సెరిమనీ 2025, విద్యార్థి నాయకత్వం, బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దే పాఠశాల ధ్యేయానికి ప్రతిరూపంగా నిలిచింది.









